# పాడవేల రేడికా!

భండి నాగరాజు



ట్రంకు రోడ్లో రాజారాం కనిపించాడు. టీ హోటల్లోకి వెళుతున్న రాజారాంని సుబ్బారావు చూస్తూ వూరుకుండి పోయ్యాడు. రాజారాం యీ రోజు చాలా హుషారుగా కనబడుతున్నాడు సుబ్బారావు కళ్ళకి. సుబ్బారావులో యీ మధ్య ఒకరకమైన నిరుత్సాహం నిలువెల్లా చోటు చేసుకుంది. అందు క్కారణం లేకపోలేదు.

రాజారాం, సుబ్బారావు ఎస్.ఎస్.ఎల్.సి. వరకు క్లాస్‌మేట్స్. రాజారాం కలెక్టరేట్‌లో గుమాస్తా అయి సర్దుకుంటున్నాడు. అతనికి ఇతర వ్యాసంగాలు ఏమీ లేవు, అప్పుడప్పుడూ సుబ్బారావుతో పిచ్చాపాటీ తప్ప. సుబ్బారావు మునిసిపల్ హైస్కూల్లో సెకండరీ గ్రేడ్ టీచరుగా కుదిరిపోయ్యాడు. సుబ్బారావుకు కథలు రాసే జబ్బు, కవితలల్లే కామాటకం కాల క్రమంలో ముదిరి తీవరించింది. సుబ్బారావు చాలా కథలు రాశాడు. అన్ని పత్రికలకీ పంపించాడు. కవిత లల్లాడు. జాబుల్లో, శుభాకాంక్షల్లో కవిత్వపు పంక్తులు పొందు పరిచేవాడు. పత్రికలకి విమర్శనాత్మక లేఖలు రాశాడు. కొన్ని సుదీర్ఘ లేఖల్లోని పంక్తులు రెండు మూడు అచ్చు పడ్డాయి. మిత్రులు తనని విమర్శకుడు కావాలని ఆకాంక్షించి శుభాకాంక్షలు తెలిపి టీలతో, సిగరెట్లతో, ముసి ముసి నవ్వులతో కొంచెం పైకే ఎత్తారు.

సుబ్బారావు తాను కథకుడుగా, కవిగా స్థిరపడాలని కోరిక. యుద్ధ ప్రాతిపదికపై రచనలు సృష్టించడం మొదలు పెట్టాడు. పత్రికలు, రేడియోవాళ్ళు చాలా సున్నితంగా సుబ్బారావుకు వేదాంత ధోరణి అబ్బేటట్టు చేశారు.

ఒకసారి సుబ్బారావు కథ కొత్తగా వస్తున్న ఓ మాస పత్రికలో పడింది. సుబ్బారావు ఆనందానికి హద్దు లేకుండా పోయింది. తన కథలు నచ్చి స్వీకరించే వాళ్ళు కూడా ఉన్నారని సుబ్బారావు ధైర్యం తెచ్చుకున్నాడు. తన వేదాంత ధోరణిని కొంచెం తగ్గించుకున్నాడు. భౌతిక శక్తి యుక్తుల పైన తన బుద్ధి నైశిత్యాన్ని కేంద్రీకరించాడు. కథ ప్రచురించబడ్డ రోజున మిత్రుల్నందరినీ సమావేశ పరిచాడు. చిన్న టీ పార్టీ యిచ్చాడు. రాజారాం సమావేశానికి పెద్దరికం వహించాడు. తన కథలోని మంచి చెడ్డల్ని నిష్పాక్షికంగా విమర్శించాల్సిందని సుబ్బారావు మిత్రుల్ని అభ్యర్థించాడు. తమ అభిప్రాయాల్ని లేఖల రూపంలో సదరు పత్రికవారికి తెల్పవలసిందని కోరాడు. ఎన్నో అవాంతరాలు యీనాటి తన విజయానికి సోపానాలని అభివర్ణించుకున్నాడు.

సుబ్బారావు పాత కథల్ని మళ్ళీ పైకి తీశాడు. మిత్రులకి వినిపించాడు సూచన లివ్వవలసిందని కోరాడు. కథ యెట్లా వుందని అడిగాడు. 'బాగున్నది' అనడం కంటె మరేం చెప్పలేని స్థితి కల్పించి మిత్రుల్ని ఇరకట్టుకున్నాడు. సుబ్బారావు మళ్ళీ విజృంభించాడు.

ఒకసారి తన కవిత ఒకటి ఉత్తరాల శీర్షికలో పన్నెండు పంక్తులుగా అచ్చు పడింది. ప్రతి రచయితా, కవీ ఉత్తరాల శీర్షిక మంచే దేశానికి పరిచయమయ్యాడని సుబ్బారావు నమ్మాడు; తన సర్కిల్‌లో నమ్మించాడు కూడా. మొత్తం మీద పత్రికల వాళ్ళని కొంతకు కొంత తన వైపుకు తిప్పుకున్నాడు సుబ్బారావు, తన నమ్మకం ప్రకారం. రేడియో పరిస్థితులు మాత్రం యధాప్రకారంగానే వున్నాయి. అయితే వాళ్ళయినా ఒకనాటికి దిగిరాక తప్పదని సుబ్బారావు ప్రగాఢంగా నమ్ముతున్నాడు. యధాశక్తి కృషి సాగిస్తూనే వున్నాడు.

సుబ్బారావు కృషిలో పాలు పంచుకొని చేదోడు వాదోడుగ ఉంటున్న మిత్రుడు రాజారాం ఒక్కడే! మొదట్లో భార్య చాలా చేయూత నిచ్చింది. సుబ్బారావు ఆమె వ్యాఖ్యలకి ప్రాముఖ్యం యివ్వడం మానేసి ఫేర్ కాపీకి మాత్రం ఆమెను వురమాయిస్తూ వచ్చాడు. ఆమె చివరకు వ్యాఖ్యలకు బదులు మూతి విరుపులు ప్రారంభించి ఫేర్ కాపీ ఉద్యోగం నుంచి విరమణ పొందింది. మిత్రుల్లో దరిదాపుగా అందరూ టీ, సిగరెట్ల అనంతరం గూడా సుబ్బారావే

# పాడవేల రేడికా!

కథలకు కాకుండా లోకాభి రామాయణానికి ప్రాముఖ్యమిస్తూ అందరూ అర్థంలేని మొఖాలు పెట్టి తప్పించుకోవడం మొదలు పెట్టారు. రాజారాం కూడా చివరకు తది తర మిత్రుల పద్ధతి ననుసరించక తప్ప లేదు. తన ప్రాణ మిత్రుడు రాజారాం కూడా చివరకు ఇంతటి అమిత్రవర్యుడు దిగుతాడని సుబ్బారావు అనుకోలేదు. రాజారాం ముఖం తప్పించటంతో సుబ్బారావు పరిస్థితి నిరుత్సాహజనకం అయిపోయింది. అందుకే సుబ్బారావుకు ఈరోజు ప్రతి రోడ్డో రాజారాం కనిపించినా, పిల్చి టీ యిప్పించి సిగరెట్టు కొనిపెట్టి కవిత్వం అని అంపాస్యేదాకా నైనా తన సాహిత్య వ్యవసాయాన్ని గూర్చి దాని ఫలసాయాన్ని గూర్చి ముచ్చటించలేక పోయ్యాడు. చూస్తూ ఊరకుండి పోయ్యాడు. రాజారాం తనని గమనించినట్లు లేదు. చూసి తప్పించుకొని పోవటం న్యాయంగాదు. ఈ మధ్య తన పాడ వెళ్లబోసుకోవడానికి సుబ్బారావుకు విన్నవాగా అప్పులు లేరు. బలవంతంగానైనా రాజారాంని వాయించుకుందామనుకున్నాడు. కాని రాజారాం మొహంచూసి సుబ్బారావుకే మనసొప్ప లేదు.

రాజారాం టీ స్టాల్ నుంచి వచ్చేదాకా ఒకపక్క నుంచి చూస్తూ సుబ్బారావు నిల్చున్నాడు. రాజారాం చూసి కూడా చూడనట్టు వెళ్లిపోతే పోనీ, తను పలక రించుకో కూడదు. చూడకుండా వె పోతుంటే పలకరించి ... దామని సుబ్బారావు అనుకున్నాడు. రాజారాం స్టాల్ లో కుర్చీమీద తనకు ఎదురుగా కని పించేటట్టు కూర్చున్నాడు. సుబ్బారావు గమనించనట్టు గమనిస్తున్నాడు. రాజారాం టీ చప్పరిస్తూ, ఉన్నట్టుండి లేచి తన వైపే వస్తున్నాడు. సుబ్బారావు మరో వైపు చూస్తున్నట్టు నటిస్తూ కొంచెం పక్కకి జరిగాడు. అయినా, రాజారాం తన దగ్గరకే వచ్చేశాడు.

భుజంమీద చెయ్యి వేసి, "ఏరా సుబ్బా, యీ మధ్య కనిపించడమే మానేశావ్? టీ తీసుకుందాం రా" అంటూ బలవంతాన లాక్కెళ్లినంత పని చేశాడు. సుబ్బారావు బెట్టు పడదల్చుకోలేదు. మౌనంగా టీ తీసుకుంటున్నాడు రాజారాంతో. "నీ కవితా వ్యాసంగం ఎట్లా వుంది?" మధ్యలో రాజారాం మాటల్లో కదిలించాడు. సుబ్బారావు వేదాంతిలా చిరునవ్వు ప్రకటించాడు. "మొన్నట్నుంచి నిన్ను కల్సుకుందామని చూస్తున్నాను" రాజారాం మాటలు సుబ్బారావుని చకితుణ్ని చేశాయి. "నా కవిత్వం విందామని నీకేమైనా దుర్బుద్ధి పుట్టిందా?" సుబ్బారావు పెద్ద చురక వేసినట్టు ప్రశ్నించాడు. సుబ్బారావు మనస్తాపం రాజారాంకి తెలియక పోలేదు. కాని తాను చెయ్యగలిగిందేమీ లేదు. "ఏందా మని కాదు. నువ్వు మరో విధంగా ప్రయత్నం చెయ్యవచ్చునని మొన్ననే ఒక ఆలోచన వచ్చింది." రాజారాం ప్రియంగా అన్నాడు. సుబ్బారావుకు ఏదో ఒక ఆశ, ఒక హామీ గోచరించింది రాజారాం మాటల్లో. "ఏమిటది?" ఆత్రుతను కొంచెం అణచుకొని సుబ్బారావు అడిగాడు.

"మా కోటేశ్వరరావు విజయవాడ ఏ.ఐ. ఆర్ లో అనౌన్సర్ గా కుదిరాడు."


"ఏ కోటేశ్వరరావు?" సుబ్బారావులో ఆత్రుత అణగడం కొంచెం కష్టమే అయింది.

"మా సడ్డకుడు, మరదలి భర్త; పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసులో పనిచేస్తుండి యిప్పుడక్కడికి మారాడు. మొన్న విజయవాడ కాపరం మార్చినట్టు జాబు వచ్చింది. నువ్వు వెంటనే జ్ఞాపకం వచ్చావు."

మనసులో అణుచుకున్న ఉత్సాహం పొంగిపోయి గ్రీష్మతాపం తీవ్రమయింది సుబ్బారావుకు. నిభాయించుకో లేక పోయ్యాడు. ఆత్రుత అదుపు తప్పుతున్నది. తన కవిత రేడియో నుంచి యిప్పుడే వినబడు తున్నట్టు సుబ్బారావు తన్మయుడై పోతున్నాడు.

రాజారాం చేతిని తన చేతిలోకి తీసు కున్నాడు సుబ్బారావు. "రేడియోలో ఒక్క అవకాశం యిప్పించి నా జీవితానికి ఒక సార్థకతను కల్పించవలసిన బాధ్యత క్లాస్ మేట్ గా నీ మీద వుందని నిన్ను కోరు కొంటున్నాను. నీ కంటే నాకు మరి ఆప్తులు లేరు." సుబ్బారావు కోరికని అతను కోరక ముందే తీర్చే ప్రయత్నం చెయ్యాలని రాజారాం నిర్ణయించుకున్నదే. ఈ అభి ప్రాయాన్నే రాజారాం ముక్తసరిగా వ్యక్త పరిచాడు సుబ్బారావుకు. సుబ్బారావు ఆనం దానికి అవధుల్లేక పొయ్యాయి. కవితకు ఆలంబనం లేకపోతే శోభించజాలదన్న సూక్తిని సుబ్బారావు జ్ఞాపకం తెచ్చు కున్నాడు. ఇప్పుడు తన కోరిక తీరడానికి ఒక మార్గం ఏర్పడబోతున్నది.

ఈరోజు సుబ్బారావు టీ డబ్బులు ఇవ్వడానికి విఫల ప్రయత్నం చేశాడు. వక్కపొడి పొట్లం, సిగరెట్లు రాజారామే కొన్నాడు. మిత్రుల మధ్య ఏర్పడిన ముభావం మాయమైపోయింది. సుబ్బారావు



ఇంటికి రావడానికి రాత్రి పదిగంటలయింది. రాజారాంని అంటిపెట్టుకొని తిరిగాడు.

సుబ్బారావు జీవితంలో ఈ రోజు మధ్యాహ్నంనుంచి అనుకోని ఒక పెద్ద మలుపు తిరిగింది. ఇంక సుబ్బారావు భవిష్యత్తు స్వర్ణమయంగా పరిణమించబోతున్నది. సుబ్బారావుకు నిద్ర పట్టలేదు. పాతట్రంకు తీశాడు. ఒక దశాబ్దానికి పైగా మంచి కథలు, కవితలు రాస్తున్నాడు తాను. తాను అంత సాహిత్యం సృష్టించినందుకు తనకే ఆశ్చర్యంగా ఉంది. నిద్ర రాలేదు. కవితలన్నీ చదివాడు. అన్నీ ఒకసారి చూసుకున్నాడు. బాగాలేవని తాను అనుకోలేకపోయ్యాడు. ఈనాడు వస్తున్న కవితల్లో చాలా వాటికంటే యివేమీ తీసిపోవు. అయితే ప్రచురింపబడుతున్నవన్నీ ఎవరో ఒకరి సులాజాతోనే ప్రచురించబడుతున్నాయా? యోగ్యతను గుర్తించి స్వీకరించే అవకాశాలు లేవా? లేవు అందామంటే అచ్చయిన తన మొదటి కథ సంగతి? తన కవితను ఉత్తరాల శీర్షికలో ఎందుకు వేశారు? సుబ్బారావు నిద్రపోవడం కుదరలేదు. తెల్లవారవస్తున్నది.

సుబ్బారావు ఒక నాలుగు కవితల్ని ఎన్నిక చేశాడు. అవి తనకు బాగా నచ్చాయి. రెండు రకాల పద్య కవితలు, ఒక గేయం, ఒక వచన కవిత తీసుకున్నాడు. శుభ్రంగా ఫేర్ చేశాడు. తెలవారింది. కాలకృత్యాలు తీర్చుకున్నాడు, టిఫిన్ చేశాడు. రాజారాం యింటికి వచ్చాడు.

రాజారాం కొద్దిగా ఆశ్చర్యపడ్డా, నవ్వుకొని సుబ్బారావు ఆతురతని గమనించి ఉత్సాహం ప్రదర్శించాడు. రాజారాం తన భార్యచేత ఆమె చెల్లెలికి విపులంగా, వివరంగా జాబు రాయించాడు. సుబ్బారావు కవితల్ని, జాబుని తన మరదలి పేర కోటేశ్వరరావు అడ్రసుకు రాజారాం పంపించాడు. సుబ్బారావుకు తాను చెయ్యదల్చుకున్న సహాయ కార్యక్రమాన్ని రాజారాం ఏ ఆటంకమూ చెప్పకుండా పూర్తి చేశాడు. ఆ రోజుకి ఆఫీసుకు పోలేక రాజారాం లీవు పెట్టాడు. సుబ్బారావు కూడా పెట్టాడు. మధ్యాహ్నం ఒకటిన్నర వరకు సుబ్బారావు రాజారాం ఓపికకు పబ్లిక్ పరీక్ష పెట్టాడు. రాజారాం వల్ల సుబ్బారావుకు గూడు కట్టుకొని వుండిన బూజు చేత్తో తొలగించినట్టయింది. సుబ్బారావు మనసు తేలికపడింది. ఉల్లాసంగా ఉంది. "ఎన్ని రోజుల్లో ప్రోగ్రాం కుదరవచ్చు?" సుబ్బారావు ఆతురత ఎంతటిదో అతని ఆయాసంతో పైకి వచ్చింది. "ఎన్ని రోజుల్లోనంటే చెప్పలేను గాని ప్రోగ్రాం మాత్రం బహుశా కుదరవచ్చు మన ప్రయత్నం డ్రైవింగ్ టేబిల్ మీద నుంచి కాబట్టి." ఇద్దరూ తృప్తిగా నవ్వుకున్నారు.

సుబ్బారావు పరిస్థితి నిమ్మళంగా లేదు. రాజారాం దొరికితే చంపేస్తున్నాడు. కోతికి చదువు చెప్పినట్టుంది జారాం

## కాలచక్రం

తిరిగిరాని "నిన్న"
నేటిని చూసి
అపహాస్యం చేసింది
నీ కంటే నేనెంతో
మెరుగని..
అనేక సమస్యల
సంకెళ్ళలో నలిగిన
"నేడు"!
నమ్మరాని "రేపు"ను
నమ్ముకుని.
కుమిలిపోతూంది
పాపం!
చెయ్యని నేరానికి
చెరలో చిక్కిన
నిరపరాధిలా!!

— డి. సి. కేశవరావు

మనస్థితి. ఇలా పది రోజులు గడిచిపోయింది. నెల పూర్తి కావస్తున్నది. సుబ్బారావు నీరసించి పోతున్నాడు. సుబ్బారావు పెడుతున్న ఊదరకు రాజారాం తట్టుకోలేకపోతున్నాడు. రాజారాం కూడా కోటేశ్వరరావుకు జాబు రాశాడు.

సుబ్బారావుకు నెల రోజులు సంవత్సరమయింది. ఆ రోజు రాజారాం సైకిలేసుకొని సాయంత్రం మూడున్నరకు హైస్కూలు కొచ్చాడు. సుబ్బారావు అనుకోకుండా రాజారాంకు ఎదురొచ్చాడు. "కంగ్రాచ్యులేషన్స్‌రా సుబ్బా" రాజారాం సుబ్బారావు చేతికి కవరిచ్చాడు. ఆలిండియా రేడియో విజయవాడ కేంద్రం నుంచి డిస్పాచ్ అయిన కవరు అది. సందేహంతో కవర్లోని కాగితాలు తీశాడు. తాను పెట్టిన నాలుగు కవితలు చెక్కు చెదరకుండా తిరిగివచ్చాయి. సుబ్బారావు మొహం పీల్చుకపోయింది. నోట్లో చెమ్మ ఆరిపోయింది. రాజారాం చెప్పిన కంగ్రాచ్యులేషన్సు అవహేళన అని సుబ్బారావు నిశ్చయించుకున్నాడు. దుర్భర అవమానంతో సుబ్బారావు రాజారాం మొహంలోకి చూడలేక నిలబడి పోయ్యాడు. "నీ చివరి వచన కవిత - దేశభక్తి అనేది — అంగీకరించార్రా సుబ్బా" అన్న రాజారాం మాటలు సుబ్బారావుకు, ఆశలేని రోగికి గరళం పోస్తున్నట్టనిపించింది. ఇప్పుడు సుబ్బారావు ఏ. ఐ. ఆర్ వాళ్ళు పంపిన మెమో చూశాడు. దేశభక్తి కవితలో ఒక నాలుగు లైన్లు ఎర్ర సిరాతో నిలువుగా మార్జినలో గుర్తించబడి వున్నాయి. వాటిని తొలగించి పంపితే ప్రసారానికి అంగీకరిస్తామని మెమో సారాంశం. "ఇదిగో యీ లైన్లు తీసెయ్యమంటున్నార్రా రాజా యిందులో తప్పేమిటి?" సుబ్బారావు అత్యాశ్చర్యం ప్రకటించాడు.

"వారి సూచన ప్రకారం సరే సవరించు. అట్లా నీ కవిత ప్రసారం కావడమే మనకు ముఖ్యం గదా?" రాజారాం ప్రోత్సహించాడు.

సుబ్బారావు మెమో మేరకు కవిత సరిచేసి పద్ధతి ప్రకారం మళ్ళీ పంపాడు. తర్వాత కొన్నాళ్ళకు సుబ్బారావు అడ్రసుకు కాంట్రాక్టు వచ్చింది. ఏ తేదీన ఏ సమయానికి ప్రసారమయ్యేది, రెమ్యూనరేషన్ ఎంత యిస్తున్నది వగైరా వివరాలు అందులో వున్నాయి. శనివారం ఉదయం సాహితీ స్రవంతి కార్యక్రమంలో స్వీయ కవిత శీర్షిక క్రింద ప్రసారమవుతుంది. ఐదు నిమిషాల కార్యక్రమం అది ఇతర కవులతో కలిపి. ప్రతిఫలంగా నూట పది రూపాయలు చెక్కు రూపంలో ఇస్తారు. ముందురోజు మధ్యాహ్నం సుబ్బారావు స్టేషనుకు రికార్డు చెయ్యడానికి స్వయంగా వెళ్ళవలెను.

సుబ్బారావు ఉప్పొంగి పోయ్యాడు. తన గొంతు కూడా తాను స్వయంగా వినబోతున్నాడు. రాక రాక ఇంత కాలానికి ఏటు


నంటి అవకాశం తనకు లభించింది? ఎంతటి శుభ పరిణామం! ఈ ఆనందాన్ని ఒక్కడూ భరించడం ఎట్లా? ఉరుకులు పరుగుల మీద పోయి రాజారాంకు చెప్పి వచ్చాడు. రాత్రి అంగళ్ళు మూసే వేళకి ట్రంకు రోడ్డంతా తెలిసిపోయింది. నెల్లూరులో స్నేహితులకీ, జిల్లాపరిషత్తుకీ, పత్రికల వాళ్ళకీ, కలెక్టరేటుకీ ఇంకా తెలియవలసిన వాళ్ళ కందరికి వర్తమానం అందిపోయింది. సుబ్బారావు స్వీయకవితా ప్రసారం గురించి 'వాణి' సంచికలో తన పేరు వేశారు. సుబ్బారావు తన కొత్త పాత

# పాడవేల రేడికా!


మిత్రులు బంధువులకు. తోటి టీచర్లకు పూర్వ విద్యార్థులకు పెళ్ళి పత్రికలు పెట్టినట్టు కార్డులు రాశాడు. ఇన్ని చేసినా తన ప్రోగ్రాముకి ఇంకా రెండు వారాలు పైగా ఉంది. కాల వేగం మందగిస్తున్నట్టనిపించింది సుబ్బారావుకు. సెలవు రోజులు అసలు గడవటమే లేదు రాజారాం సహాయాన్ని సుబ్బారావు పొగిడి దానికి విడిచిపెట్టలేదు మిత్రులందరో రాజారాం కొంత ప్రత్యేకత యివ్వబడింది. సుబ్బారావుతో దిక్కులేని ఆనందోత్సాహంతో పాటు ఒక టెక్కు కూడా వచ్చిందని చెప్పాలి. సుబ్బారావు రేడియో కార్యక్రమం గురించి దరిదాపు అందరికీ తెలిసిపోయింది.

రేపు శుక్రవారం. రేపు విజయవాడకి సుబ్బారావు ప్రయాణం. రేపు సెలవు పెట్టాలి. సుబ్బారావు రైల్వే స్టేషం కెళ్ళి టైం టేబిల్ కొన్నాడు. రైళ్ళ టైమ్సు చూసుకున్నాడు. టికెట్ చార్జి వగైరాలు గుర్తుపెట్టుకున్నాడు. బేస్తవారం తిరుమల ఎక్స్‌ప్రెస్‌కు ప్రయాణం బెర్త్ రిజర్వేషన్ కుదరలేదు. అందుకు సుబ్బారావు చాలా విచారించాడు. తనకు సహాయంగా రావలసిందని రాజారాంని కోరాడు. చివరికి రాజారాం కూడా వస్తానన్నాడు ఇద్దరికీ రానుపోను చార్జీలు పెట్టుకుంటానని అనుకున్నాడు. ఒక్కరోజుకి కోటేశ్వరరావు గారింట్లో ఉండవచ్చునని యిద్దరూ తీర్మానించుకున్నారు. కోటేశ్వరరావు తన భార్య కోరిక మేరకు రాజారాంని సుబ్బారావు గారితో పాటు రావలసిందని జాబు రాశాడు. అన్నీ యిట్లా కలిసి వస్తున్నాయి సుబ్బారావుకి అనుకూలంగా.

బేస్తవారం రాత్రి పదకొండు గంటలకు నెల్లూరు నుంచి ట్రయిను బయల్దేరుతుంది. తెల్లవారున అయిదు గంటలకు విజయవాడ చేరుతుంది. సుబ్బారావు రాజారాంతో పాటు పది గంటలకు స్టేషనుకు వచ్చారు. తిరుమల ఎక్స్‌ప్రెస్ ఒక గంట లేటు, జీరో అవర్‌కు వస్తుందని నోటీసు బోర్డుమీద రాసివుంది. రెండు గంటల కాలక్షేపం సుబ్బారావుకు పెద్ద కష్టమనిపించ లేదు గాని రాజారాంకు కొంచెం బోరు కొడుతున్నది. సుబ్బారావు మరి కొంచెం కొడుతున్నాడు. పన్నెండింటికి ట్రయిను వచ్చింది. జనం క్రిక్కిరిసి వున్నారు నిల్చుకోను గూడా సందు లేదు. రిజర్వేషను ప్రయత్నం విఫలమయింది. అయిదు నిమిషాలు అయిపోయింది. ట్రైను కదలబోతున్నది. జనరల్ కంపార్ట్‌మెంటులో తోసుకొని ఇద్దరూ ఎక్కేశారు. వాడి సూదిమొన మోపినంత సందు గూడా లేదు. ఈ రాత్రి యీ రైల్లో నిద్ర లేకుండా ఒంటికాలి ప్రయాణం ఎట్లారా దేవుడా అనిపిస్తున్నది యిద్దరికీ. చిట్ట గుంటలో చివరో దిగారు. సీటు దొరకలేదు





శ్రీమంతుడైన ఒక వర్తకుడు తనకు చావు కుండా చెయ్యాలని కోరుతూ మృత్యుదేవతను పూజిస్తూ ఉండేవాడు. కొన్నాళ్ళకు యముడు ప్రత్యక్షం కాగా, తన కోరిక తెలియజేశాడు. అది సాధ్యంకాదనీ చావు ఎప్పుడు వస్తుందో ముందుగా హెచ్చరికను మాత్రం ఇవ్వగలననీ యముడన్నాడు. దానికి వర్తకుడు సమ్మతించాడు. కాని, ఎంతకాలానికి మృత్యువు ఫలానా సమయంలో వస్తుందనే హెచ్చరిక రాలేదు. ఒకనాడు హఠాత్తుగా అతన్ని మింగడానికి మృత్యువు వచ్చింది. యముడు తన్ను మోసగించాడని వర్తకుడు అతడిని నిందించగా, ప్రత్యక్షమైన యముడిలా అన్నాడు — "నాయనా! నిన్ను నేను మోసగించలేదు. నాలుగు సార్లు హెచ్చరిక చేశాను. మొదట నీ తలవెంట్రుకలు పండిపోయేటట్లు చేశాను. నీవు దాన్ని గమనించలేదు. పండు వెంట్రుకలకు నల్లరంగు పూసి యువకుడవుగా నటించావు. ఆ తర్వాత నేను నీ వెంట్రుకలు రాలిపోయేటట్లు చేశాను. నీవు నీ బట్టతలకు టోపీ పెట్టుకొని, జుత్తు వున్నట్లు

## ధర్మపథం

— బులుసు వేంకట రమణయ్య

# నాలుగు హెచ్చరికలు!

నటించావు. ఈ రెండో హెచ్చరికను కూడా నీవు లక్ష్యంచెయ్యలేదు. తర్వాత నేను నీ పళ్ళు ఊడిపోయేటట్లు చేశాను. శ్రీమంతుడవు కాబట్టి ఎంతో డబ్బు ఖర్చు పెట్టి నీవు కట్టుడు పళ్ళు పెట్టుకున్నావు. అంత వరకూ సహించాను. నీకు అవసానదశ ప్రాప్తించింది. నీ శరీరం బాగా ముడతలు పడి, అవయవాలన్నీ బలహీనాలై లేవలేని స్థితిని కలిగించాను. మందుల వల్ల ప్రయోజనం లేకపోయింది. వయస్సు వల్ల కలిగే మార్పును మార్పుచెయ్యడం ఎవరికి సాధ్యమవుతుంది? అందువల్లనే నీవు మృత్యువుకు గురికాకతప్పిందికాదు. నేను ఇన్నిసార్లు నీకు అంత్యకాలం వస్తున్నదని సూచించినా గమనించకుంటివి. ఈ విషయంలో నా తప్పు లేదు" అని అతడు అన్నాడు.

మృత్యువు హెచ్చరికను మాటలతో చెప్పదు. శరీరంలోని పరిణామాలను బట్టి మనమే ఊహించుకోవాలి. ఆ కాలంలో మరణం సంభవిస్తే రోగాల దారిని పడాలి వస్తాయి. వయస్సు పరిపక్వాన్ని పొందినట్లయితే అవయవాలు సడలిపోయి వేటి పని అవి చెయ్యడం సాధ్యం కాకుండా ఉంటుంది. దానిని బట్టే అవసాన కాలం సమీపించినట్లు గ్రహించవలసి వుంటుంది.

చరాచరాలన్నిటికీ ఉత్పత్తి లాగా నశించడం కూడా సహజమే. మానవునికి ఈ విషయం కొత్తదేమీకాదు. జీవించి ఉన్నంత వరకూ శ్రమ పడకుండా ఉండడానికి యత్నించడం అతడు చెయ్యవలసిన పని. అదే సమయంలో యథార్థం గుర్తించి పరంకోసం కూడా ప్రయత్నం చెయ్యవలసి ఉంటుంది.

[శ్రీ సత్యసాయి బాబా "చిన్నకథ" లలో ఒక దానిని ఆధారం చేసుకొని]

---

గాని ఫ్రీగా వినబడే వీలు కలిగినట్లనిపించింది. తెనాలిలో ఒక సీటు ఖాళీ అయింది. రాజారాంని కూర్చోమన్నాడు సుబ్బారావు. అతను అంతకు ముందే తోసుకొని కూచునేవాడు. సుబ్బారావు నిలువు జీతంమీద విజయవాడ దాకా వచ్చాడు. కునుకుతున్న రాజారాంని లేపి సుబ్బారావు రైలు దిగాడు. ఇద్దరూ కరకర పొద్దు పొడుస్తుండగా కోటేశ్వరరావు గారి యిల్లు చేరారు. సుబ్బారావు బిస్కట్ పాకెట్, ఆపిల్ పండ్లు కోటేశ్వరరావుగారి సంతోషార్థం తెచ్చాడు. సుబ్బారావు కళ్ళు పుచ్చ విత్తుల్లా వున్నాయి. కాళ్ళు పీకుతున్నాయి. కోటేశ్వరరావుకు పొద్దుటి డ్యూటీ ఉండటంతో అప్పటికే ఆయన రేడియో స్టేషనుకు వెళ్ళిపోయాడు. మరదలి స్వాగతంతో రాజారాం, సుబ్బారావుతో ఇంట్లో అడుగు పెట్టాడు. [illegible] కాల కృత్యాలు తీర్చుకొని యిద్దరు మిత్రులూ కాఫీ పంచుకున్నారు. సుబ్బారావుకు అంత అలసటలోను నిద్రపట్టలేదు. తల బాదుగా కూడా వున్నది. రాజారాం నిద్రపొయ్యాడు.

గంట పదకొండు కావస్తున్నది. రాజారాం నిద్ర చాలించలేదు. సుబ్బారావుకు నిద్ర పట్టడం లేదు. ఇంతలో కోటేశ్వరరావు గారు డ్యూటీ నుంచి వచ్చారు. సుబ్బారావును చూసి రాజారాం మిత్రుడని గ్రహించి పలకరించుకొని కుశల ప్రశ్నలు వేశాడు. సుబ్బారావు చాలా నెమ్మదిగా అనుకూలంగా మాట్లాడాడు. పదకొండు గంటలు కావస్తున్నందున రేడియో స్టేషనుకు వెళ్ళే విషయమై ప్రస్తావించాడు సుబ్బారావు. "తొందరేం లేదు నిదానంగా పోవచ్చు. సాయంత్రంలోగా ఏర్పాట్లు చేస్తారు" అన్నాడు కోటేశ్వరరావు. సుబ్బారావు పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. వీలయినంత ముందుగా వెళ్ళాలని సుబ్బారావు ఆలోచిస్తున్నాడు.

రాజారాం నిద్ర లేవలేదు. "పన్నెండు గంటల దాకా రాహుకాలం గదా" కోటేశ్వరరావుగారి భార్య అందుకొన్నది. సుబ్బారావు నీరసించి పొయ్యాడు. తాను ఒక్కడే వచ్చి వుంటే యీ బందిఖానా లేకపోవును అనుకున్నాడు కూడా.

మధ్యాహ్నం పన్నెండయింది. ముగ్గురూ భోంచేశారు. రాజారాంకి కొంచెం అలసట తీరినట్టయింది. కోటేశ్వరరావు భుక్తాయాసంతో వగరుస్తూ అన్నాడు. "రాజన్నగారూ మనం మధ్యాహ్నం మూడుగంటలకు రేడియో స్టేషనుకు వెళ్దాం. మీ మరదలు కూడా వస్తానంటున్నది. వారి రికార్డింగ్ కూడా అప్పుడే చేయిస్తాను." సుబ్బారావు పరిస్థితి చాలా ఘోరంగా వున్నది. కోటేశ్వరరావు నిద్ర పొయ్యాడు. రాజారాం మళ్ళీ పండుకున్నాడు సుబ్బారావు కూడా విధిలేక శవాసనం వేశాడు.

సుబ్బారావు మెలకువగానే వున్నాడు. సాయంత్రం మూడుకు పైబడుతున్నది. రాజారాం కదిలాడు కోటేశ్వరరావు లేవలేదు. సుబ్బారావు నడి మంచంలో కూర్చున్నాడు. అతను బిక్కుబిక్కుమంటున్నాడు. "ఏరా సుబ్బూ, మూడైందా?" రాజారాం హెచ్చరించుకున్నాడు. "పైబడుతోంది లేవండి మరి" అన్నాడు సుబ్బారావు కొంచెం అసహనంగా. రాజారాం లేచాడు. మరదలు వచ్చి కోటేశ్వరరావుని లేపింది. టిఫిన్ కార్యక్రమాలు అనంతరం రేడియో స్టేషనుకు బయల్దేరారు. రాజారాం మరదలి సింగారింపుతో సాయంత్రం నాలుగు కావస్తున్నది.

# పాడవేల రేడికా!

ఆరవై యెనిమిదో నెంబరు టౌన్ బస్సులో పరుగుల్తూ స్టేషనుకు వచ్చారు.

"ఏ. పి. ప్లాంట్ చెడిపోయి వుంది. ఢిల్లీ నుంచి రిపేరరు రావాలి." కోటేశ్వర రావు మాటలు విని సుబ్బారావు బిత్తర పోయ్యాడు. దాని అభిప్రాయ మేమిటో బోధపడలేదు. "రికార్డింగు కేమైనా అంతరాయం కలుగుతుందా గారు?" పీల గొంతుతో సుబ్బారావు అడిగాడు. "లేదు లేదు. కాకపోతే ఆలి అడదు, రికార్డింగ్ సమయంలో." కోటేశ్వరరావు అభయం చెప్పినట్టు అంది. కోటేశ్వరరావు మొదట రేడియో స్టేషనంతా చూపించాడు. రికార్డింగ్ స్టూడియోలు, లైబ్రరీ మొదలైన వన్నీ చూపిస్తున్నా సుబ్బారావు అనాసక్తంగా వాళతో కూడా తిరిగాడు. సమయం అయిదు కావస్తున్నది. కోటేశ్వరరావు తాను చెప్పి ఏర్పాటు చేయించిన ప్రోగ్రాం ఆఫీసరుతో సుబ్బారావు సంగతి చెప్పాడు. ఆయన పరేనని రికార్డింగుకు సిద్ధమయ్యాడు. సుబ్బారావును స్టూడియో లోకి రమ్మన్నాడు.

సుబ్బారావు లోపల అడుగు పెట్టే సరికి గడపకు చెప్పులు కొద్దిగా తగిలింది. ఏమిటా అనుకున్నాడు సుబ్బారావు. లోపలికొచ్చాక చెప్పులు బయట పెట్టి రండని కొత్త వ్యక్తి చెప్పాడు. బయటకు వెళ్లి సుబ్బారావు మళ్ళీ లోపలి కొచ్చాడు. "మీకు కేటాయించింది మూడు నిమిషాలు మాత్రమే, మీ కవిత ఆ మేరకే చదవాలి" అన్నాడు, రికార్డు చేయడాని కొచ్చిన కొత్త వ్యక్తి. "నాకు అయిదు నిమిషాలని చెప్పారు కదండీ?" అన్నాడు సుబ్బారావు, తన గొంతు తనకే వినిపించి నట్టు లేదు. "నిజమే, మీకు ముందు ప్రసంగించిన గారు పదకొండు నిముషాలు తీసుకున్నారు. పన్నెండు కాక నిముషం. పోతే మీకు మిగిలింది మూడు నిముషాలు. మధ్యలో కొన్ని లైన్లు తొలగించి చదవండి" అన్నాడు కొత్త వ్యక్తి. అప్పటి కప్పుడు ఏ పంక్తులు తొలగించాల్తో బోధపడ లేదు సుబ్బారావుకు. బలి పశువు పరిస్థితై పోయింది సుబ్బారావుది. తొలగించేవి ఏ లైన్లయితే నేం కానిమ్మనుకున్నాడు చివరకు.


టేబిల్ ఫాన్ స్విచ్ నొక్కాడు కొత్త వ్యక్తి. తలుపు బిగించి వచ్చాడు. గొంతు సర్దుకో మన్నాడు. కాయితం కదల కూడదన్నాడు. చేసైగ చేసిన తక్షణం మొదలు పెట్ట మన్నాడు కొత్త వ్యక్తి. గాలి లేదు. ఉబ్బగా వుంది. గుండె గొంతులో అడ్డుపడినట్టు అనుమానంగా వుంది సుబ్బారావుకు. దడ దడగా వుంది. కొత్త వ్యక్తి చేయి వూపాడు. సుబ్బారావు చదవటం మొదలు పెట్టాడు. అక్కడున్న పెద్ద గడియారం సెకండ్ల ముల్లును గమనిస్తూ సుబ్బారావు మూడు నిముషాల్లో స్వీయకవిత– మధ్యలో కొన్ని పంక్తులు అప్పటి కప్పుడు అనుకొన్నవి తొలగించి– చదివేశాడు. ఒంటి చెమటలు పట్టి పోయ్యాయి పాపం సుబ్బారావుకు. ఓ. కే అన్నాడు కొత్త వ్యక్తి. సుబ్బారావు బైట పడ్డాడు. మరో గదిలో కొత్త వ్యక్తి వలు గురికి స్వీయకవిత రికార్డు వినిపించాడు. సుబ్బారావు తన్మయుడై విన్నాడు.

"సి. గ్రేడు పేమెంటును ఇస్తాము" అన్నాడు కొత్త వ్యక్తి కోటేశ్వరరావుతో.

"ఫర్వాలేదు" చిరునవ్వుతో అన్నాడు కోటేశ్వరరావు. సుబ్బారావుకు ఈ భాష (ఇంక మళ్ళీ ప్రోగ్రాం యివ్వరని) అర్థం కాలేదు. కావాలనుకోనూ లేదు రాత్రి తిరుమల ఎక్స్ ప్రెస్‌కు నెల్లూరు వచ్చెయ్యాలని ఒంటికాలి మీదున్నాడు సుబ్బారావు.

తెల్లవారు ఝామున మూడున్నరకు నెల్లూరు చేరుకున్నారు సుబ్బారావు, రాజారాం. సుబ్బారావు యిల్లు చేరాడు. భార్యని తొందర పెట్టాడు. వేన్నీళ్లతో తలకి పోసుకున్నాడు. పొద్దున్నే ప్రసార విశేషాలు విన్నాడు. సుప్రభాతం విన్నాడు. ఢిల్లీ వార్తలు విన్నాడు. సాహితీ స్రవంతి మొదలయింది. సుబ్బారావు నాడీ స్పందన హెచ్చింది. తన స్వీయ కవితకు ముందు ప్రసంగం వస్తున్నది. అతడు పొగిడిపి పదుకుతున్నట్టు వినిపించింది. యింతకీ పూర్తి కావడం లేదు. పదకొండు నిమిషాలకు ప్రసంగం అయిపోయింది. తన స్వీయ కవిత గూర్చి కోటేశ్వరరావు గొంతు వినిపించింది. ఇంక మరో క్షణంలో తన గొంతు వినిపిస్తుంది.

నిముషం దాటినా తన గొంతు వినిపించ లేదు. గుండాయి మంటున్న దంతే! రెండు నిమిషాలయ్యాయి. సుబ్బారావు పరిస్థితి



చాలా ఆందోళనకరంగా ఉంది ఆసహనంగా రేడియోను అటూ ఇటూ తిప్పాడు కొంచెంగా మృదువుగా తట్టాడు "వెధవ బోడిముండ రేడియోలు; డామ్ డర్టీ కంట్రీ సరుకు..." సుబ్బారావు ఆక్రోశించాడు.

"... ఈ ప్రసారంలో ఏడు గంటలా యిరవైయేడు నిమిషాల నుంచి యిరవై తొమ్మిదిన్నర నిమిషాల వరకు సాంకేతిక కారణాల వల్ల అంతరాయం కలిగినందుకు చింతిస్తున్నాము. తరువాత కార్యక్రమం వెంటవే.."


# FOR A BETTER JOB

JOIN

## CORRESPONDENCE COURSES

DIPLOMA & OTHER COURSES

- AIBM
- AMIBM
- C.A (ENTRANCE)
- COMPANY SECRETARY (PREL)

- LL.B.
- M.Ed.
- TEACHER TRAINING
- LIBRARY MANAGEMENT
- APPLIED PSYCHOLOGY
- GIFTED CHILD EDUCATION

- BUSINESS MANAGEMENT
- BUSINESS & INDST. MGT.
- HOTEL MANAGEMENT
- EXPORT MANAGEMENT
- PERSONNEL MANAGEMENT
- ADVERTISING & P.R.
- SALES MANAGEMENT
- MARKETING MANAGEMENT
- ACCOUNTANCY

- JOURNALISM
- GOOD ENGLISH
- HOMOEOPATHY
- PRIVATE SECRETARY
- RAPID SHORTHAND
- PERSONALITY DEVELPMENT
- MEDICAL REPRESENTATIVE

JOB GUIDANCE PROVIDED (FREE)

Few Scholarships are awarded to needy/bright students.
For details, send a self-addressed envelope to Director :

**ACADEMY OF CAREERS GUIDANCE**
4/177, Subhash Nagar, New Delhi-110027
Hony Director S. K. KAPOOR, B.Sc. M.A., M. Ed.,M. Phil.,M.I.H., AMIBM

# JOBS

IN

## INDIA & ABROAD

Arab Countries offer a number of jobs with salary from 2000/- to Rs. 12000/- monthly and you can get direct employment. Also Hundreds of Job-Opportunities exist in Banks, Railways, Army, Commercial Organisations, P & T Deptt., Public undertakings, Navy, Air Force, Schools/Colleges, Indian Airlines, Government Departments in India. The first guide to provide such Job-Opportunities.

# DEGREE/DIPLOMA

from

## INDIA & ABROAD

A few American Universities offer Bachelor/Master/Doctorate Degree Courses through correspondence with no/little residency requirements. The first guide to provide complete information regarding various correspondence courses in India and Abroad including B.ED./ M.Ed./LL.B./ AMIE / B.A. / B.Com. / M.A. / M.Com. / DBM / RMP / C.A. / ICWA/ACS / AMIBM / P.G. Dip. Ed/ Journalism / LL.M / Inter / Library Science/MBA/M.Sc. etc

For details, send a self addressed envelope to Director

**ACADEMY OF CAREERS GUIDANCE**
A-653, Shastri Nagar. Delhi-110 052.

# PREPARE FOR COMPETITIVE EXAMINATIONS

*You can try to get any of the following Government Job through competitive exams, with the help of Academy's Postal Guidance :*

- INCOME TAX INSPECTORS
- I.A.S./I.F.S./I.P.S. OFFICERS
- EXCISE INSPECTORS
- CLERKS/CASHIERS/TYPISTS IN BANKS
- PROBATIONARY OFFICERS
- ASSTT. STATION MASTER/ GUARDS IN RAILWAYS
- ASSISTANTS IN GOVT. OFFICES
- STENOS/TYPISTS SIGNALLERS/CLERKS IN RAILWAYS
- CLERKS/STENOGRAPHERS IN GOVT. OFFICES
- AUDITORS/U.D.C./ Jr. ACCOUNTANTS

*For details, send a self-addressed envelope to Director :*

**ACADEMY OF CAREERS GUIDANCE**
A-653, Shastri Nagar, Delhi-52
*Hony. Director :*
S. K. KAPOOR, B.Sc., M.A., M.Ed., M.Phil., M.I.H., AMIBM.

AKSD VISUAL